ong-5_ong-5.qxd 1/25/2026 11:46 PM Page 1



## ప్రజాస్వామ్యంలో ఓటే ప్రధాన ఆయుధం

**కొండపి, ప్రభాతవార్త**




ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరునికి ఓటే ప్రధాన ఆయుధమని కొండపి తాసిల్దార్ శీలం శ్రీనివాసరావు అన్నారు .రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ సూచించిన విధంగా ఆదివారం కొండపిలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవానీ తాసిల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా తాసిల్దార్ కార్యాలయం నుండి గ్రామంలోని ప్రధాన వీధులలో ఓటు విలువ గురించి వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం గాంధీ బొమ్మ సెంటర్లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో, ప్రజలే పాలకులని అందుకు ప్రధాన ఆయుధం ఓటు హక్కు అని అన్నారు.అంతటి విలువైన ఓటు విలువ గురించి ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ రామాంజనేయులు ఎంఈఓ 2 పి రామారావు ఎన్నికల డి టి బ్రహ్మయ్య పలువురు అధికారులు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం ఓటర్ల మ్యాపింగ్ లో నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఐదుగురు బిఎల్ఓ లను ఘనంగా సన్మానించారు.సీనియర్ సిటిజెన్లుగా ఉన్న పలువురు పెద్దలను ఘనంగా సత్కరించారు.

## రైజ్ కళాశాలలో పతంజలి యోగా పీఠ్

**ఒంగోలు, ప్రభాతవార్త**





రథ సప్తమి సందర్భంగా ఆదివారం ఉదయం 7గం ల నుండి 9 గం ల వరకు పతంజలి యోగా పీఠ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యోగాచార్యులు గంధవల్ల బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో రైజ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణం నందు సుమారుగా 2000 మందికి పైగా విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాలు విజయవంతంగా నిర్వహించారు. సహ యొగ శిక్షకులుగా సుబ్బయ్య, హరిక్రిష్ణ, ఇంద్రజ్యోతి రధరమని స్వర్నలత, బాలాజి, బొయపతి రవి, కిలారి రవి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం : సకల జీవరాశికి ప్రత్యక్ష దైవం అయినా సూర్య భగవానిని పట్ల గౌరవం, ప్రకృతి పరిరక్షణ ద్వారా పూర్వికులు అందించిన సంస్కృతి, సంప్రదాయం తో కూడిన క్రమశిక్షణ,ఆరోగ్య కరమైన జీవన విధానం ప్రోత్సాహంచడం.. అసోసియేట్ పార్టనర్స్: నేచర్ సేవా ఫౌండేషన్ ఈ కార్యక్రమం విజయవంతం చేయడలో సహకరించిన కళాశాల సిబ్బంది, యోగా సాధకులు, శిక్షకులు, సభ్యులు, వాలంటీర్స్, మీడియా మిత్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కిమ్స్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- 432 మందికి వైద్య పరీక్షలు

**జె. పంగులూరు జనవరి 25 ప్రభాతవార్త**



కార్పొరేటు వైద్యశాలలో పేద ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకొనే స్తోమత లేక చాలామంది ఉన్నారని, వారి ఆరోగ్యం మెరుగుపడేలా మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నారని అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు గరిమిడి జగన్మోహన్, జాగర్లమూడి వారి పాలెం సొసైటీ అధ్యక్షుడు అల్లంనేని బ్రహ్మనందం సంయుక్తంగా తెలిపారు. మండలంలో ని ముప్పవరం గ్రామపంచాయతీ పక్కన ఉన్న సొసైటీ, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉచిత మేగా వైద్య శిబిరాన్ని అద్దంకి నియోజకవర్గ వాణిజ్య వి బాగా అధ్యక్షుడు గరిమిడి జగన్మోహన్రావు, జె.వి. పాలెం సోసైటీ అధ్యక్షుడు అల్లంనేని బ్రహ్మనందం కిమ్స్ హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ రామాంజనేయులు సంయుక్తంగా ఆదివారం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ వైద్యం నిపుణులు డాక్టర్ రామాంజనేయులు నేతృత్వంలో డాక్టర్ జిలాని, డాక్టర్ సంధ్య 432 మందికి వైద్య పరీక్ష నిర్వహించి , వైద్య పరీక్ష కై వచ్చిన వారికి బీపీ, షుగర్, ఈసీజీ, కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీఆర్వో కాలుష్య కాలేశా అదిగా వ్యాధితో బాధపడుతున్న కొంతమంది పేషెంట్లను ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ కి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కర్రి. వెంకట సుబ్బారావు, బత్తుల వెంకట్రావు, గడ్డం నాగేశ్వరరావు, రవి, పవన్ భాను, శ్రీను, బాచిన చౌదరి బాబు, ఎన్నికపాటి అశోక్, శ్రీను, కోటి స్వామి, సామియేలు, విజయ్, ఇంటూరి రామకృష్ణ, పాఠశాల ఎన్. సి. సి. విద్యార్థులు, పి.డి రాయిని శేషగిరి, హెచ్యం పుచ్చకాయల ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తార్ ముఠా ద్విచక్ర వాహనాలు చోరీ

**జె.పంగులూరు జనవరి 25 ప్రభాతవార్త**



మండలంలోని రేణిగవరం ఎస్సై బి. వినోద్ బాబు మండలలోని అధికారులకు మరియు సిబ్బంది కి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తార్ ముఠా ప్రకాశం జిల్లాలోకి ఆదివారం ప్రవేశించారు అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తార్ ముఠా శనివారం గూడూరు పట్టణంలో ఒక ఇంట్లో దొంగతనం చేసి , రెండు ద్విచక్ర వాహనాలను కూడా దొంగలించుకొని తీసుకుని వెళ్ళారు. గూడూరు నందు జరిగిన దొంగ తనం నందు, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బారు అనే ముద్దాయి ఫింగర్ ప్రింట్స్ వచ్చినవి. అతనిపై ఆంధ్రప్రదేశ్ లోని వివిధ పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదై ఉన్నాయన్నారు. అదే ముఠా ఆదివారం నెల్లూరుకు పొలిమేరలలో బ్రాందీ షాప్లో దొంగ తనం చేయచేయడానికి ప్రయ త్నించడం జరిగింది. వారి వద్ద గూడూరు నందు దొంగతనం చేసిన రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నాయన్నారు. కాబట్టి నైట్ బీట్ సిబ్బంది గానీ, లేదా అధికారులు కానీ పై వీడియోలలోని వారిని గాని లేదా వారి వద్ద ఉన్న ఎ.పి 03 బి, సి.పి 6742, జి జె11 బి ఎన్ 2575 నంబర్లు గల ద్విచక్ర వాహనాలను గుర్తించిన వెంటనే అధికారులకు తెలియచేయాలని సూచించారు.

## ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ఉలవపాడు, జనవరి 25 ,ప్రభాతవార్త**




ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కుదే ప్రముఖపాత్రని,18 సంవత్సరాలు కలిగిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు కావాలన్నారు.ప్రతిఒక్క ఓటరు ఎన్నికలలో నిజాయితీగా తమ ఓటుహక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస రావు తో పాటు రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎస్ఎస్ఎన్లో ఓటరుదినోత్సవంపై అవగాహన సదస్సు

**ఒంగోలు, ప్రభాతవార్త**







స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా ఓటర్ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంనకు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా వహించారు ఆయన మాట్లాడుతూ మనది ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని,ప్రజాస్వామ్యం ఓటు అనే పునాది పై ఆధారపడి ఉంటుందని, దానిని పరిరక్షికోవల్సినటువంటి అవసరం మన అందరి మీద ఆధారపడి ఉంటుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించి, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండ ప్రజాస్వామ్య పరిరక్షణ కు విద్యార్థులు పాటు పడాలని సూచించారు.అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ఓటు హక్కు పై ప్రతిజ్ఞ, ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ. రాజేంద్ర బాబు, బి. శ్యామల, పీ. నీలిమ, వైస్ ప్రిన్సిపల్ టి. రాజశేఖరరెడ్డి అధ్యాపకులు పూర్ణచంద్రరావు ,చిరంజీవి, రాజకుమార్, రాయుడు, నవీన్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



ఒంగోలు నగరంలోని శివాలయం నందు రథసప్తమి సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు

# జై చెన్నకేశవ... జై జై చెన్నకేశవ...

- నింగికేగేసిన గోవింద నామాలు వెండి రథంపై విహరించిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి...
- కన్నుల పండుగగా రథసప్తమి వేడుకలు ఏడు వాహనాలపై స్వామివారి దర్శనం...
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం...
- శాంతిభద్రతలను పర్యవేక్షించిన డి ఎస్ పి నాగరాజు...
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల..





**మార్కాపురం, జనవరి 25,(ప్రభాతవార్త)**

మార్కాపురం పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన రథసప్తమి వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ దేవస్థానంలో పశ్చిమ ప్రాంత ప్రజల ఇలవేల్పైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఒకే రోజులో ఏడు వాహనాలపై భక్తులకు దర్శనం ఇవ్వడం విశేష ఆకర్షణగా నిలిచింది. వేకువజామున సూర్యప్రభ వాహనంతో ప్రారంభమైన సప్త వాహనాల ఉత్సవాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయి. శేషవాహనం, గరుడ వాహనం, హంస వాహనం, చక్రస్నానం, చంద్రప్రభ వాహనం తది తర వాహనాలపై స్వామివారు దర్శనమివ్వగా, ప్రతి వాహనోత్స వంలో ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాలు, దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి డిఎస్పీ యూ నాగరాజు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. రథసప్తమి కమిటీ అధ్యక్షులు యక్కలి కాశి విశ్వనాథం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ ఇమ్మడి కాశీనార్లు తదితర ప్రముఖులు సంప్రదాయ దుస్తులలో పాల్గొని పల్లకీ సేవలో భాగస్వాములయ్యారు. సాయంత్రం 6 గంటలకు నిర్వహించిన స్వామివారి వెండి రథోత్సవం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలాదిమంది భక్తుల మధ్య నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా ఈ ఘట్టం అంగరంగ వైభవంగా జరిగింది. రథసప్తమి సందర్భంగా ధార్మిక, ప్రజా, వ్యాపార సంఘాలు, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధులలో సుమార్దు 25 ప్రాంతాల్లో అన్నప్రసాదాలు, అల్పాహారాలు, మజ్జిగ, నీళ్ల పాకెట్ల పంపిణీ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రివరకు భక్తజన సందడితో పట్టణం కిటకిటలాడింది. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేపట్టగా, మున్సిపాలిటీ శాఖ పారిశుధ్య చర్యలు తీసుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి, కమిషనర్ డివిఎస్ నారాయణరావు, డీఎస్పీ యు. నాగరాజు, సీఐ పి. సుబ్బారావు,ఎస్ఐ సైదుబాబు పోలీసు అధికారులు పాల్గొన్నారు.


















## మార్కాపురం సబ్ కలెక్టర్ రాష్ట్రస్థాయి అవార్డు

**మార్కాపురం, ప్రభాతవార్త**




స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐ ఆర్) ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రి యమార్కాపురం జిల్లా సబ్ కలెక్టర్ శివరామిరెడ్డికి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి అందుకున్నారు. ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా మార్కాపురం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (పదవీవిరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డికి అవార్డును ప్రదానం చేశారు. ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే అవార్డు సాధ్యమైందని శివరాం రెడ్డి స్పష్టం చేశారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు రాష్ట్ర స్థాయి అవార్డు

**ఒంగోలు, ప్రభాతవార్త**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) పక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్ పక్రియను జిల్లాలో సమర్థ వంతంగా అమలు చేసినందుకు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రకాశం జిల్లాకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమీషనర్(పదవీ విరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పని చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన శిద్దా దంపతులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు ఏ వన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన శిద్దా బాలాజీ, తేజస్విని దంపతుల కుమార్తె వైభవి శ్రేష్ఠ ఓణీల వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, శిద్దా లక్ష్మీ పద్మావతి. ఈ వేడుకలలో శిద్దా సుధీర్ కుమార్, శిద్దా శృతి దంపతులు, మన్యం ఫణి కుమార్, మన్యం సునీత దంపతులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



# జనసేన నేతల్లో అసంతృప్తి.. రీజన్ ఏంటీ..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

అధికారంలో ఉన్నా తమకు ఎలాంటి పవర్ లేకుండా పోయిందన్న ఆవేదన జనసేన నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తుందా..?. ఎమ్మెల్యేలతో పాటు ఇతర నాయకులు కూడా ఇదే విషయంపై చర్చిస్తున్నారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ నాయకులు ఏ ఇద్దరు కలిసిన ఇదే విషయంపై చర్చిస్తున్నారు. పార్టీ పరంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకపోయినా ప్రభుత్వం ఉన్న తమకు ప్రాధాన్యం లేదన్న ఆవేదన వారిని వేదిస్తుంది. ఎమ్మెల్యేల నుంచి నాయకుల వరకు అందరిది ఇదే మాటగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు పొత్తు పెట్టుకుని అయిన అధికారంలోకి వస్తే తమ ప్రభావం పెరుగుతుందని నాయకులు ఆశించిన మాట వాస్తవం. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆదిపత్య రాజకీయాల ముందు తాము నిలువలేకపోతున్నామన్న ఆవేదన అయితే వారిలో కనిపిస్తుంది. ఒకరు కాదు ఇద్దరు దాదాపు పార్టీలో ఉన్న అందరిది ఇదే సమస్య వెంటాడుతుందన్న చర్చ సాగుతుంది. ఇటీవల పోలవరంలో ఓ నాయకుడు బహిరంగ వ్యాఖ్యలు చేయడానికి ఈ అసంతృప్తే కారణమని తెలుస్తోంది. సొంత ప్రభుత్వంలోనే టీడీపీని కార్నర్ చేస్తూ సదరు నేత చేస్తున్న వ్యాఖ్యలు వైసీపీని మించి పోయిన రేంజిలో ఉన్నాయి. అలాగని పార్టీ నుంచి బయటకు పంపిస్తే ఈ విమర్శల దాడి మరింత పెరుగుతుందన్న ఆందోళన కూడా ఉంది. అయితే బయటకు కనిపిస్తుంది ఒకరిద్దరైతే ఎంతో మంది నాయకులు ఇదే అభిప్రాయంతో ఉన్నారన్నది తెలుస్తోంది. ఒంగోలు నియోజకవర్గంలో అయితే ఇక్కడ ప్రతిపక్ష పార్టీ వైసీపీ కంటే జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే జనార్ధన్‌కి మధ్య కోల్డ్‌వార్ జరుగుతుంది. జనసేనలో రెండు వర్గాలు చీలిపోయాయి. ఒక వర్గానికి దామచర్ల జనార్ధన్ తమ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తుండడం విశేషం. బాలినేని శ్రీనివాసరెడ్డి వర్గాన్ని మాత్రం ప్రత్యర్ధి వర్గంగా చూస్తున్నారు. ఇక్కడ వైసీపీ కాదు ప్రతిపక్షం. జనసేనలోని బాలినేని వర్గం ప్రత్యర్ధి వర్గంగా మారింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేన నాయకులను కలుపుకొని పోయేలా క్షేత్ర స్థాయిలో కూటమి ప్రయత్నాలు చేయాలి. ప్రధానంగా చర్చకు వస్తున్న ఎవరితో ఎవరికి అవసరం అనే విషయంపైన క్లారిటీ ఇవ్వాలి. ఇరు పార్టీలు కలిసి ఉంటే ప్రయోజనం ఎలా ఉంటుందో గత ఎన్నికల సమయంలో రుజువైనందున మరో సారి ఇదే ప్రయోజనాన్ని పార్టీ నాయకులకు వివరించారు. అదే సమయంలో గ్రౌండ్ లెవల్‌లో ఉన్న చిన్న పాటి లోపాలను సరిదిద్దడం ద్వారా అధికారాన్ని అందరికి పంచడం, నియంత్రించడమో చేయాలి లేకపోతే ముున్ముందు మరింత మంది నాయకులు రోడ్డెక్కడం ఖాయమని స్పష్టంగా తెలుస్తోంది. నియోజకవర్గాల పునర్ విభజన జరిగితే ఒంగోలు రెండు అవుతాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులుగా వీరు పోటీ చేయవచ్చు. ఒకరిని ఒకరు విభేధాలు ఉంటే పక్కన పెట్టి కూటమి అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిన్న చిన్న మనస్పర్ధలు కొంత మంది మధ్య విభేధాలు సృష్టించేందుకు కంకణం కట్టుకుని ఉన్నట్లు సమాచారం. అందువలన కూటమి నాయకులు అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రాజకీయ పండితులు అంటున్నారు.

# ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు ఓటు హక్కు

**- తహసీల్దార్ రవి నాయక్**



**బల్లికురవ, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటరు దినోత్సవ వేడుక ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రారంభమైన 16వ ఓటరు దినోత్సవ ర్యాలీ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేసుకుంటూ, ఉన్నత పాఠశాల మీదుగా నాలుగు రోడ్ల కూడలికి చేరింది. అక్కడ మానవహారం నిర్వహించి, ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. అక్కడి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు కళాశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ కొనసాగింది. అక్కడ డిప్యూటీ తహసీల్దార్ ప్రహర్ష ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు. ఎన్నికల సమయంలో సామాన్యుడి చేతిలో పాసు పత్రాస్త్రం లాగా, ప్రజాస్వామ్యానికి ప్రాణ వాయువు లాగా ఓటు హక్కు పని చేస్తుంది అన్నారు. దేశ భవితవ్యాన్ని నిర్ణయించే ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్న అన్నారు. దేశ భవితవ్యాన్ని నిర్ణయించే యువతలో ఓటు హక్కు పట్ల అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవడం రాజ్యాంగం కల్పించిన బాధ్యతగా గుర్తు చేశారు. నూతన సాంకేతికతను జోడించి ఓటరు నమోదు ప్రక్రియ ప్రభుత్వం మరింత స్వల్పతరం చేసింది అన్నారు. వెబ్‌సైట్ ద్వారా మీ సేవ కేంద్రాల ద్వారా, స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్ నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. యువత తమను పరిపాలించే సారథలను ఎన్నుకునే బాధ్యతను గుర్తించి ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రహర్ష, శ్రీనివాసరావు, వీఆర్వోల సంఘం అధ్యక్షులు అశోక్, అచ్యుత మోహన్, లెక్చరర్ రవీంద్ర, వీఆర్వో అశోక్, కోరేశ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి

**- రీ సర్వే జరిగే సమయంలో ప్రజల సందేహాలను తీర్చుకునేందుకు**

**సంబంధిత అధికారి ఫోన్ నెంబరును స్వర్ణ సచివాలయంలో ప్రదర్శించాలి**



**వెలిగండ్ల, జనవరి 25, ప్రభాతవార్త**

భూ యాజమాన్య సమస్యలపై ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ 1920లో బ్రిటీష్ వారి ద్వారా చేయబడిన రీ సర్వేనే ఆధారంగా చేసుకోవాల్సి ఉన్న పరిస్థితులలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సమగ్రమైన విధానం ద్వారా ల్యాండ్ రీటైటిలింగ్ యాక్ట్ చేసి రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో రీ సర్వే నిర్వహించి తద్వారా భూ సమస్యలకు శాశ్వతమైన పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో భాగంగా గతంలో మండలంలోని పలు గ్రామాలలో ఇప్పటికే రీ స్వే పూర్తి చేసి పాసు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుతం మండలంలోని నాగిరెడ్డిపల్లి, గన్నవరం, మనమడుగు గ్రామాలలో రెవెన్యూ అధికారులు రీ సర్వే నిర్వహిస్తున్నారు. గతంలో రీ సర్వే చేసిన గ్రామాల్లో గ్రామాల్లోని ప్రజలను భాగస్వామ్యలను చేయలేదని, గ్రామాల్లో భూములు ఉండి జీవనోపాధి కోసం పట్టణాలకు వలసవెళ్ళిన వారికి, వేరే ప్రదేశాల వారు అయి ఉండి రీ సర్వే జరిగే గ్రామాల్లో భూములు కొనుగోలు చేసి ఉన్న వారికి రెవెన్యూ శాఖ ముందస్తుగా సరైన సమాచారం ఇవ్వకుండా గ్రామాల్లో అందుబాటులో ఉన్న వారు అందించిన సమాచారం మేరకు రీ సర్వే పూర్తి చేయడంతో అనేక సమస్యలు తలెత్తాయని, రెవెన్యూ అధికారులు ప్రదర్శించిన అలసత్వానికి తాము రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయలేక ఇప్పటికి అవస్థలు పడుతున్నామని ఇప్పటికే రీ సర్వే జరిగిన గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు ఈ సారైన గతంలో చోటు చేసుకున్న పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని రీ సర్వే నిర్వహించే గ్రామాల్లో ప్రజలను భాగస్వాములను చేసి గ్రామాల్లో భూములు కలిగి వేరే చోట నివాసం ఉంటున్న రైతులకు గ్రామాల్లో రీ సర్వే నిర్వహించే తేదీలను తెలియపరచడంతో పాటు రైతుల ఫోన్ నెంబర్లు, ఎలాగో అందుబాటులో ఉంటాయి కాబట్టి ఫీల్డ్ విజిట్లకు వెళ్లే సమయాలను, గ్రామ సభలు నిర్వహించే సమయాలను ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజలకు సమాచారం అందించాలని రీ సర్వే జరిగే గ్రామాల్లోని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే రీ సర్వేపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు సంబంధిత అధికారి ఫోన్ నెంబర్లను స్వర్ణ సచివాలయాల్లో ప్రదర్శన చేయాలని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

# రుణాలను సకాలంలో చెల్లించాలి



**పలేటివారిపాలెం, జనవరి 25, ప్రభాతవార్త**

ఈ – నారి సీఆర్పీలకు శిక్షణ పొదుపు సంఘాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని ఏపీఎం శ్రీనివాసరావు ఈనారి సీఆర్పీలకు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పొదుపు సంఘ నాయకురాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల నిర్వహణ ప్రతి లావాదేవీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మన డబ్బులు మన లెక్కలు యాప్‌ను అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సీఐఎఫ్ ఉన్నతి రుణాలు తీసుకొని వాళ్ళ యొక్క జీవనోపాధులు పెంచుకునే విధంగా కృషి చేయాలన్నారు. అయితే తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో ఎంత చెల్లించింది ఇంకా ఎంత చెల్లించాలి అనేటువంటిది విధానాలు తెలుసుకునేందుకు ప్రతి నెల సక్రమంగా సమావేశాలు పుస్తకాల నిర్వహణ ఆన్‌లైన్లో జరిగేటట్లుగా చేయడానికి ప్రభుత్వం కొత్తగా ఈనారి సీఆర్పీ వ్యవస్థ తీసుకురావడం జరిగిందని తెలిపారు. వీరి ద్వారా మన డబ్బులు మన లెక్కలు అనేటువంటి కొత్త యాప్ తీసుకురావడం జరిగింది. దీని ద్వారా వాళ్ళకి ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం అందిటట్లుగా తెలియజేయడం జరుగుతుంది. దీని వల్ల ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా జరుగుతుంది. దీనికి సంబంధించి ఏ విధంగా చేయాలనేటువంటి ఈ నారి సీఆర్పీలకు మండలంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణకు స్థానిక ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు, వీఓఏలు, ఈనారి సీఆర్పీలు పాల్గొన్నారు.

# బుక్‌ల ద్వారా ఆటపాటలను నేర్పించాలి



**పలేటివారిపాలెం, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని టు సెక్టార్ పోలినేనిపాలెం అంగన్‌వాడీ సెంటర్‌లో సీడీపీవో కే.ఉషారాణి సూచనల మేరకు అంగన్‌వాడీ వర్కర్ కృష్ణకుమారి అధ్యక్షతన ఈసీసీఈ డే శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ సునీత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని బనిఫిషరీ ఉన్న తల్లిదండ్రులకు మూడు సంవత్సరాల లోపల పిల్లల తల్లిదండ్రులకు నవ చేతన పిల్లల ఎదుగుదలలో జరిగే మార్పుల గురించి సూపర్‌వైజర్ సునీత వివరించారు. ప్రీ స్కూల్ పిల్లలకి ఆదర్శిలా సిలబస్ ప్రకారం పీపీ 1, పీపీ 2 బుక్స్ గురించి ఆట పాటల ద్వారా నేర్పించే సమగ్ర అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఆడ పిల్ల జన్మించిన వారి ఇంటిలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ కృష్ణకుమారి, అరుణ, అంగన్‌వాడీ హెల్పర్ మల్లేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

**పామూరు, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పామూరులోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మమ్మీడాడీ సెంటర్ వరకు కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు సయ్యద్ అమీర్జాన్ మాట్లాడుతూ జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడి ముఖ్యమైన బాధ్యత, ఓటు ద్వారా మన నాయకులను ఎన్నుకుంటామని, దేశ భవిష్యత్తును నిర్మిస్తామని యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని నా ఓటు– నా హక్కు అనే భావనతో ప్రతి ఎన్నికల్లో పాల్గొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అమీర్జాన్ అన్నారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న వారిచే టౌన్ ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి ప్రతిజ్ఞ చేయిస్తూ భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత, ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పామూరు గ్రామ పంచాయతీ ఈవో అరవింద్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వెంట నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు అంచూరి వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకులు కొండిశెట్టి రమణయ్య, చిన్న హజరత్, వాయినేని రాఘవ, బండ్ల నారాయణ, షేక్ హాజీ గౌస్, టీడీపీ మహిళా నేతలు మండల మహిళా కార్యదర్శి రజియా బేగం సయ్యద్, షేక్ మహబూబ్ జానీ, విద్యార్థినీ, విద్యార్థులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.




## రథసప్తమి ఊరేగింపులో పాల్గొని ఆంజనేయస్వామికి ఆకుపూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం, జనవరి 25, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని కొప్పుకొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు రథసప్తమి పర్వదినం పురష్కరించుకుని సమీప ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమం జరిగింది. ఈ ఆకుపూజ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. పట్టణంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఆంజనేయ స్వామికి అర్చకులు ఆకుపూజ నిర్వహించారు. అంతకు ముందు రథసప్తమి పురష్కరించుకుని ప్రధాన వీధులలో స్వామివారి ఊరేగింపు జరిగింది. విరివిగా మహిళ భక్తులు పాల్గొన్న ఊరేగింపులో శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ శ్రేణులతో కలిసి మహిళల వెంట ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆకు పూజలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాలుపంచుకున్నారు. ఆంజనేయస్వామిని సింధూరం పాలతో అభిషేకించారు. తమలపాకులతో నైవేద్యం సమర్పించి ఎమ్మెల్యేతో పాటు భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు యర్రగొండపాలెం వైసీపీ పట్టణ అధ్యక్షులు కందూరి కాశీవిశ్వనాథ్, ఐవీ సుబ్బారావు, యక్కలి భాగ్యరావు, ఓబుల్‌రెడ్డి, ఏడుకొండలు, ఆలయ భక్తులు, మహిళ భక్తులు విరివిగా పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఊరేగింపుకు శోభను చేకూర్చారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ, అవగాహన సదస్సు



**యర్రగొండపాలెం, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండల కేంద్రంలో తహసీల్దార్ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు ప్రాముఖ్యత వివరించారు. ఆ తరువాత వారితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మంజునాథరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ఓటు హక్కు విలువను ప్రజలకు గుర్తు చేయడం, కొత్తగా 18 ఏళ్ల నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయడం గుర్తు చేసే విషయమని ప్రజాస్వామ్యంతో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పాల్గొనాలని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల స్పెషల్ అధికారి, మండలం విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు, మల్లునాయక్, బీజేపీ నాయకులు మాదాల సూర్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బూత్ లెవలింగ్ అధికారులు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న షేక్ షంషూర్, గుత్తి రాజా



**పామూరు, జనవరి 25, ప్రభాతవార్త**

పామూరులోని అనిల్ గార్డెన్స్ నందు జరిగే షేక్ చిన్న హాజీమాలంగ దిలీషాద్ ఏకైక పుత్రిక షేక్ హీన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ షంషూర్, శ్రీ బాలాజీ జ్యూవెలరీ అధినేత గుత్తి ఆజా, పామూరు మాజీ సర్పంచ్ కావేటి సుబ్బయ్య, ఒగూరు నరసింహులు, షేక్ రసూల్ పాల్గొన్నారు.

# నీరు- పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ భద్రత

**- దర్శిలో యువతతో సస్టైనబుల్ అగ్రికల్చర్ అండ్ సోషల్ గవర్నెన్స్ ట్రస్ట్ విస్తృత అవగాహన కార్యక్రమం**




**దర్శి, జనవరి 25, ప్రభాతవార్త**

నీరు, పర్యావరణం, సుస్థిర వ్యవసాయ భవిష్యత్ తరాల జీవనాధారమని గుర్తించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మందికి అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సస్టైనబుల్ అగ్రికల్చర్ అండ్ సోషల్ గవర్నెన్స్ ట్రస్టు ఆధ్వర్యంలో దర్శి పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీల్లో యువత, కళాశాల విద్యార్థుల కోసం విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రారంభంలో ట్రస్టు ప్రతినిధులు నీటి కొరత, వాతావరణ మార్పుల ప్రభావాలు, వ్యవసాయం, గ్రామీణ జీవనంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టాలు వేగంగా పడిపోతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నీటి సంరక్షణ ఒక ఉద్యమంగా మారాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

**యువతే మార్పుకు నాయకత్వం వహించాలి : పెద్దిరాజు పొదిలి**

ఈ కార్యక్రమంలో ప్రసంగించిన ట్రస్టు సీఈఓ పొదిలి పెద్దిరాజు మాట్లాడుతూ నీరు, పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ పథకాలతో మాత్రమే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యమే కీలకమని అన్నారు. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతను స్వీకరించి, తమ కుటుంబాలు, స్నేహితులు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి యువకుడు కనీసం పది మందికి నీటి ప్రాముఖ్యతను వివరించినా, జూన్‌నెల నాటికి 5 లక్షల మందికి అవగాహన చేరుతుందని తెలిపారు. వర్షపు నీటి సేకరణ, చెక్ డ్యామ్‌లు, ఫార్మ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ , సూక్ష్మ నీటి పారుదల విధానాలు వంటి ఉత్తమ నీటి నిర్వహణ పద్ధతులపై వివరంగా అవగాహన కల్పించారు.

**దేశ వ్యాప్తంగా 20 లక్షల మందికి అవగాహన లక్ష్యం : రాజశేఖర రాజు పొదిలి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి పురస్కార గ్రహీత పొదిలి రాజశేఖర రాజు మాట్లాడుతూ నీరు లేకుండా జీవనం అసాధ్యమని, కానీ నేటి సమాజం నీటిని నిర్లక్ష్యంగా వినియోగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత లక్ష్యంగా దేశ వ్యాప్తంగా 20 లక్షల మందికి నీరు,పర్యావరణ పరిరక్షణపై అవగాహనకల్పించాలనుకుంటున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించడం లో యువతే ప్రధాన శక్తిగా మారాలని, ప్రతి కళాశాల ఒక అవగాహన కేంద్రంగా, ప్రతి విద్యార్థి ఒక మార్పు దూతగా మారాలని పిలుపునిచ్చారు. మీడియాతో మాట్లాడుతూ – భవిష్యత్తు తరాల కోసం నీటి సంరక్షణ అత్యవసరం. కార్యక్రమం అనంతరం మీడియాతో పొదిలి రాజశేకర రాజు మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావం వల్ల అనిశ్చిత వర్షపాతం,కరువు పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో నీటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందని అన్నారు. వర్షపు నీటి సంరక్షణ, చెక్ డ్యామ్‌లు, ఫార్మ్ పాండ్లు, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు, చెట్ల నాటడం వంటి చర్యలు భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పిస్తాయని తెలిపారు.

**200 మంది విద్యార్థుల భాగస్వామ్యం - సమాజానికి అవగాహన చాటే సంకల్పం :**

ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 200 మంది యువత, కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో పర్యావరణ చైతన్యం పెంపొందించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ వ్యాప్తంగా ఒక విస్తృత ప్రజా ఉద్యమానికి నాంది పలికినట్లు నిర్వాహకులు తెలిపారు.

# గ్రామ స్థాయి నుండి పార్టీ నిర్మాణానికి కృషి చేయాలి

**- దర్శి ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**



**దర్శి, జనవరి 25, ప్రభాతవార్త**

గ్రామ స్థాయి నుండి పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని దర్శి ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. ఆదివారం దర్శి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీల నిర్మాణంపై మండల పార్టీ అధ్యక్షులు జడ్పీటీసీలు, ఎంపీపీలో పార్టీ మండల అబ్జర్వర్లు గ్రామ అబ్జర్వర్లతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుండి పార్టీ కమిటీలను ఎలా పూర్తి చేయాలో వివరించడం జరిగింది. ముఖ్యంగా ప్రతి గ్రామంలో గ్రామ పార్టీ కమిటీతో పాటు యువత మహిళా రైతు బీసీ ఎస్సీ సోషల్ మీడియా విద్యార్థి కమిటీలు వేయాలని కష్టపడ్డా ప్రతి కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో దర్శి అసెంబ్లీ పరిశీలకులు బొట్ల రామారావు, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల కృష్ణారెడ్డి, ఎంపీపీ ఉషా మురళి, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, జడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ రత్నరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షులు ముత్తినీడి సాంబ, దర్శి వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కేవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**కందుకూరు జనవరి 25, ప్రభాతవార్త**

కందుకూరు టౌన్‌లో విద్యుత్‌పనులు జరుగుతున్నందున సోమవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టణంలోని 60 అడుగుల రోడ్డు, నాంచారమ్మ కాలనీ లోని కొంత భాగము, ఐఎస్‌రావు నగర్ మరియు సాయి నగర్ 8వ లైన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు. వినియోగదారులు గమనించి సహకరించాల్సిందిగా సంబందిత అదికారులు విజ్ఞప్తిచేస్తున్నారు.

# మార్కాపురం ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం

**- ప్రయాణికుల సురక్షితమే ఆర్టీసీ సిబ్బంది ప్రధాన లక్ష్యమని ఆర్‌టిసి మేనేజర్ నరసింహులు**



**మార్కాపురం, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మార్కాపురం జిల్లా ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జాతీయ రహదారి భద్రతమాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఆర్టీసీ డిపోమేనేజర్ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో వివిధ డిపోలకు చెందిన ఆర్టీసీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ హాజరై రక్తదాతలను అభినందించారు. డిపో మేనేజర్ నరసింహులు మాట్లాడుతూ, ప్రయాణికుల సురక్షితమే ఆర్టీసీ సిబ్బంది ప్రధాన లక్ష్యమని, ప్రజలకు సురక్షితమైన మరియు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్‌జి రమేష్ బాబు, సయ్యద్ ఖాదర్ వలీతోపాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**- ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం**

**- పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు**



**మార్కాపురం, జనవరి 25,ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి పౌరుడు తన ఓటు విలువను గుర్తించి బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి నూతన ఓటర్లుగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. అనేక సంవత్సరాలుగా నిరంతరంగా ఓటు హక్కు వినియోగిస్తున్న వారిని గౌరవించడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు, దేశభక్తి గీతాలు ఆకట్టుకోగా, ఎన్‌సీసీ విద్యార్థుల విన్యాసాలు, కవాతు ప్రదర్శనలు అందరి ప్రశంసలు పొందాయి. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు,వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ద్వారా ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## తప్పిపోయిన పాపను తల్లిదండ్రులకు అప్పగించిన మార్కాపురం సిఐ సుబ్బారావు



**మార్కాపురం, జనవరి 25, ప్రభాతవార్త**

రథసప్తమి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో ఆదివారం నాడు ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పసుపులేటి నీలవేణి అనే పాప తప్పిపోయింది. ఈ విషయం పోలీసులకు సమాచారం అందగానే, మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు వెంటనే స్పందించారు. పాపను గుర్తించి, విచారించిన అనంతరం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. తదుపరి విచారణలో పాప మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులో గల శివాజీ నగర్ ఫస్ట్ లైన్, వెంకటేశ్వర స్వామి గుడి ముందు నివాసముండే పసుపులేటి శ్రీనివాసులు కుమార్తెగా గుర్తించారు. అనంతరం పాపను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. పాపను క్షేమంగా తిరిగి పొందిన తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకుని, ఈ సందర్భంగా పోలీసులకు, ముఖ్యంగా సిఐ సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కాపురం జిల్లా గడ్డపై తొలి జెండా పండుగకు సర్వం సిద్ధం

**- చరిత్రలో నిలిచే క్షణం..మార్కాపురం జిల్లాలో తొలి గణతంత్ర దినోత్సవం**



**మార్కాపురం, జనవరి 25, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా గడ్డపై తొలిసారిగా నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపేందుకు సర్వం సిద్ధమైంది. జిల్లా ఆవిర్భావం అనంతరం జరుగుతున్న మొట్టమొదటి జెండా పండుగను చిరస్మరణీయంగా నిలిపేందుకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానంలో నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశభక్తి భావం ఉట్టిపడేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాళ్లు, శకటాలను ప్రదర్శించనున్నారు. విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 255మంది అధికారులు, సిబ్బందికి ఈ వేదిక సాక్షిగా ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు. కన్నుల పండుగలా నిర్వహించనున్న ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రథ సప్తమి శుభవేళ సూర్యవాహన సేవలో అన్నా కుటుంబం



**మార్కాపురం, జనవరి 25, ప్రభ్యతవార్త**

రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ మార్కాపురం ఇంచార్జి అన్నా రాంబాబు కుటుంబ సభ్యులతో కలిసి మార్కాపురం పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ప్రభాత వేళ ఆలయంలో నిర్వహించిన పవిత్ర సూర్యవాహన సేవలో పాల్గొని తమ ఆరాధ్యదైవమైన శ్రీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నా రాంబాబు, ఆయన సతీమణి దుర్గాకుమారి, తనయుడు డాక్టర్ కృష్ణ చైతన్యతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ సూర్యవాహన సేవలో పాల్గొనడం ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు.

# మార్కాపురంలో రథసప్తమి వేడుకలు

**- చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్**



**మార్కాపురం, జనవరి 25,ప్రభాతవార్త**

రథసప్తమి వేడుకల సందర్భంగా ఆదివారం మార్కాపురం పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చైర్మన్ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి కోసం స్వామివారి ఆశీస్సులు కోరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో చైర్మన్ రమేష్ భేటీ అయ్యారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాల కల్పనపై వారు చర్చించారు. ఆలయానికి చేరుకున్న శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్‌కు రథసప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాదం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, టీడీపీ నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ బీజేపీ నాయకులు పివి కృష్ణారావుతో పాటు బీజేపీ పట్టణ కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముండ్లమూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం




**ముండ్లమూరు, జనవరి 25, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని 2026 సందర్భంగా స్థానిక మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ముగ్గులపోటీలు నిర్వహించి ఉన్నారు. ఇందులో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బేతపూడి రామలింగయ్య(84), కనకాల సీతారామయ్య (75)లను సన్మానించి, పాఠశాల విద్యార్థులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించి ఓటు వినియోగం యొక్క ప్రాముఖ్యతను తెలిపి జాతీయ ఓటర్ల దినోత్సవ సంబరాలు విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7_7.qxd 1/26/2026 12:37 AM Page 1



# ప్రతిఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలి



**రాచర్ల, జనవరి 25 ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన మండల అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటు విలువ ప్రాముఖ్యత, విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రలోభాలకు లొంగి ఓటును దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని, నాయకుల తలరాత, దేశ చరిత్ర, మన భవిష్యత్తు మార్చగలిగేది ఓటే నన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని ఓటు ద్వారా దాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంపై విద్యార్థులచే ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి, ఎంఈఓ వి గిరిధర శర్మ, రీ సర్వే డిటి వై స్వాతి, ఆర్ఐ హర్ష బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించాలి



**రాచర్ల, జనవరి 25 ప్రభాతవార్త**

ఐవిఆర్‌యస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం ) కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి అన్నారు. సాధారణ పెన్షన్ల పంపిణీ సమయంలో పెన్షనర్ల మొబైల్స్‌కి ఈ కాల్స్ వస్తాయని, పెన్షన్లు పంపిణీ పథకాల అమలు పారదర్శకంగా సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అని తెలుసుకుంటారన్నారు. సక్రమంగా సజావుగా పద్ధతిగా జరిగితే జరుగుతున్నాయని జరగకపోతే జరగలేదని లబ్ధిదారులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. కాబట్టి సిబ్బంది, గ్రామాల్లో పెన్షన్ పొందే ప్రతి ఇంటికి వెళ్లి ఈ కాల్స్ పై అవగాహన కల్పించి సరైన రీతిలో వారు సమాధానం చెప్పే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఓవికెఎస్ కుమార్ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ ముక్కు ఉగ్ర



**పామూరు, జనవరి 25, ప్రభాతవార్త**

పామూరులోని అనిల్ గార్డెన్స్ నందు ఆదివారం జరిగిన షేక్ చిన్న హాజీ మాలాంగ్, దిల్షాద్ ఏకైక కుమార్తె షేక్ హీన, అల్తాఫ్ వివాహ వేడుకల్లో ఒంగోలు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి షేక్ గౌస్ భాషా, ఉమామహేశ్వరరావు, తెలుగుదేశంపార్టీ మహిళ నేతలు రజియా బేగం సయ్యద్, షేక్ మస్తాన్‌బి(వగ్గంపల్లి), షేక్ లూనా జబీన పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో నీటి పరిరక్షణకు సమగ్ర దృష్టి అవసరం

**- పొదిలి రాజశేఖర రాజు**



**దర్శి, జనవరి 25, ప్రభాతవార్త**

నీరు, పర్యావరణ పరిరక్షణ అంశాలు ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అత్యంత కీలక సవాళ్లుగా మారాయని రాష్ట్రపతి పురస్కార గ్రహీత పొదిలి రాజశేఖర రాజు అన్నారు. దర్శిలోని శ్రీపొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీలో నిర్వహించిన నీరు–పర్యావరణ అవగాహన కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ప్రాంతాల్లో సగటు వర్షపాతం లోటు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. అనిశ్చిత వర్షాలు, ఆలస్యంగా వచ్చే వర్షాకాలం, తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భ జలాల పున: నింపుదల తగ్గుతోందని విశ్లేషించారు. ఈ వర్షాభావ పరిస్థితులు వ్యవసాయం, తాగునీటి సరఫరా, పర్యావరణ సమతుల్యతపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. నీటి అవసరాలు పెరుగుతున్నప్పటికి, వర్షాల ద్వారా లభించే సహజన పునరుత్పత్తి తగ్గుతుండటం ప్రధాన ఆందోళనకర అంశమని రాజశేఖరరాజు పొదిలి అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటి వినియోగ విధానాల్లో మార్పు అవసరమని, సంరక్షణ చర్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. భవనాలపై రూఫ్టాఫ్ వాటర్ హార్వెస్టింగ్, గ్రామ స్థాయిలో చెక్ డ్యామ్‌లు, ఫార్మ్ పాండ్లు, పెర్కోలేషన్ ట్యాంకులు వంటి నిర్మాణాలు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను రీచార్జ్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ రంగంలో వర్షాధార పంటల ఎంపిక, సూక్ష్మ నీటి పారుదల విధానాలు(డ్రిప్, స్ప్రింక్లర్), మల్చింగ్, భూమి తేమను నిలుపుకునే పద్ధతులు వర్షాభావ ప్రభావాన్ని తగ్గించగలమని వివరించారు. ఈ విధానాలు నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంట దిగుబడులకు స్థిరత్వాన్ని ఇస్తాయని తెలిపారు.

**నీటి వినియోగంలో మార్పు అవసరం :**

నీటి సమస్యకు పరిష్కారం కేవలం కొత్త మౌలిక సదుపాయాల నిర్మాణంతోనే సాధ్యమవదని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించడమే ప్రధాన మార్గమని రాజశేఖర రాజు స్పష్టం చేశారు. గృహాలు, వ్యవసాయం, విద్యా సంస్థలు, పరిశ్రమలు అన్నీ తమ స్థాయిలో నీటి వృధాను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువత పాత్ర– అవగాహన నుంచి ఆచరణకు వర్షాభావం వంటి దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కోవడంలో యువత అవగాహన కీలకమని ఆయన అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాలు యువత ఆలోచనల్లో మార్పును తీసుకువస్తాయని, ఆ మార్పు రోజువారీ ఆచరణలోకి వచ్చినప్పుడే సమాజంలో స్పష్టమైన ప్రభావం కనిపిస్తుందని పేర్కొన్నారు.

**సమగ్ర పర్యావరణ దృష్టి అవసరం :**

నీరు, భూమి, వతావరణం, పర్యావరణం అన్నీ పరస్పరంగా అనుసంధానమైన ఉన్న వ్యవస్థలని రాజశేఖర రాజు పొదిలి తెలిపారు. వర్షాభావం వంటి సమస్యలను విడివిడిగా కాకుండా సమగ్రంగా విశ్లేషించి పరిష్కారాలు అమలు చేయాల్సిన అవసం ఉందన్నారు.అవగాహన కార్యక్రమాల లక్ష్యం సమాచారాన్ని అందించడం మాత్రమే కాకుండా, వ్యక్తుల ఆలోచనల్లో మార్పు తీసుకురావడమేనని ఆయన చెప్పారు.సమిష్టిబాధ్యత ప్రణాళికబద్ధమైన చర్యలు,నిరంతర ప్రయత్నాలలో వర్షాభావ పరిస్థితుల్లోనూ నీరు, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని రాజశేఖరరాజు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.40వేలు ఆర్థిక సాయం



**కొమరోలు, జనవరి 25, ప్రభాతవార్త**

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు రూ.40 వేల ఆర్థిక సాయం అందించారు. మార్కాపురం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన కాశీరావు రెండు కిడ్నీలు చెడిపోయి నంద్యాలలోని హాస్పటల్‌లో చికిత్స పొందుతు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నట్టు తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు వెంటనే స్పందించారు. నంద్యాలలోని హాస్పటల్‌కి వెళ్లి కాసిరావుని కలిసి నేను వున్నా అంటూ ధైర్యం చెప్పి, వెంటనే అతనికి రూ.40వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, కార్యదర్శి పందనబోయిన భూపాల్, కాశిరావు, నిరంజన్ పాల్గొన్నారు.

# గోవులకు దాన అందజేత



**మార్టూరు, జనవరి 25, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో మార్టూరు గ్రామంలో లంబాడి తండా వద్ద రథసప్తమి సందర్భంగా ముద్దన శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో, రోటరీ మెంబర్స్ సహకారంతో శ్రీకృష్ణ పిరమిడ్ గో సంరక్షణ సేవా సమితిలో ఉంటున్న గోవులకు తవుడు 50 కేజీలు, బెల్లం 11 కేజీలు, ఆకు కూరలు రెండు బస్తాలు, అరటి కాయలు, జామకాయలు గోవులకు తినిపించడం జరిగింది. గోశాలలో ఇలాంటి కార్యక్రమాలకు రోటరీ మెంబర్స్ కుటుంబ సమేతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, రొటేరియన్స్ పెంట్యాల లక్ష్మీ నారాయణ, కొర్రపాటి సుబ్రహ్మణ్యం, గరిమెడి శ్రీనివాసరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిబ్రవరి 1న మాచిదేవ వర్ధంతి



**కందుకూరు జనవరి 25, ప్రభాతవార్త**

రజకుల ఆరాధ్యదైవం మడేల మాచిదేవ స్వామి జయంతి కార్యక్రమాన్ని పిబ్రవరి 1వ తేదీన కందుకూరు పడమటి రజకపాలెంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు రజకసంఘంఅధ్యక్షుడు చిట్యాల శ్రీనివాసులు తెలిపారు. రజకసేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి పట్టణంలోని నలువైపులగల రజకులంతా బారీగా పాల్గొని జయప్రదంచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రజకసంఘనేతలు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైంది

**- మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి**



**హనుమంతునిపాడు, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని హాజీపురం గ్రామ పంచాయతీలో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు టోపి, టీ షర్టులు ధరించి ర్యాలీగా వీధులు తిరిగి ఓటర్స్‌కి తమ ఓటు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైందని, అర్హుడైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. యువత రాజకీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎలాంటి భయాలు, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు. ఈ హక్కును వినియోగించుకోవడం మన బాధ్యతని, ఒక్క ఓటుతో దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం మనకు లభిస్తుందని అన్నారు. యువత ముందుకొచ్చి ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఝాన్సీ, వెల్ఫేర్ అసిస్టెంట్ కార్తీక్, గాయం సుబ్బారెడ్డి, బెంజిమేన్, చెంచయ్య, ఇశ్రాయేల్, ప్రసన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఈఆర్వోగా అవార్డు అందుకున్న దోర్నాల మండల తహసీల్దార్ సీహెచ్ అశోక్ కుమార్‌రెడ్డి



**పెద్దదోర్నాల, జనవరి 25, ప్రభాతవార్త**

ఓటర్ల జాబితా ఎన్నికల విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పెద్దదోర్నాల మండల తహసీల్దార్ సీహెచ్ అశోక్ కుమార్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా అవార్డు లభించింది. ఈ మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురష్కరించుకుని జిల్లా కేంద్రం మార్కాపురంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా తహసీల్దార్ అశోక్ కుమార్‌రెడ్డి ఉత్తమ ఈఆర్వో అవార్డు అందుకున్నారు. ఓటరు నమోదు, సవరణలు, ఓటరు అవగాహన, ఓటర్ల జాబితా వంటి అంశాలలో బూత్ లెవల్ ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో సౌలభ్య సేవలు అందించడంలో తహసీల్దార్ అశోక్ కుమార్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయన చూపిన చిత్తశుద్ధి, పారదర్శకతకు గుర్తింపుగా ఉత్తమ ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారిగా అవార్డును అధికారులు అందజేశారు.

# దోర్నాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ




**పెద్దదోర్నాల, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవం పురష్కరించుకుని మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో రెవెన్యూ ఉద్యోగులు ఆదివారం ప్ల కార్డులు పట్టుకుని ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు మన హక్కు – ఓటు మన బాధ్యత, నిజాయితీగా ఓటు వేయండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, ఓటుకు నోటు సమాజానికి చేటు, ఓటు అమ్మ రాదు– కొనరాదు, నా ఓటే– నా భవిష్యత్తు, ఓటు అనేది ప్రతి పౌరుని హక్కు, ఓటు మన హక్కే కాదు – మన బాధ్యత కూడా వంటి ప్లకార్డులు పట్టుకుని దోర్నాల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలంలోని వీఆర్వోలు, గ్రామ రెవెన్యూ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**లింగసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవం లింగసముద్రం మండల కేంద్రం కేఆర్ జడ్పీ హైస్కూల్‌లో తహసీల్దార్ ఎం.హనుమయమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కఊ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజా స్వామ్యంలో ఓటు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, అర్హులని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, విద్యార్థినీ, విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలలో ఓటర్ గుర్తింపు కార్డు తీసుకొని వారిని పేరు నమోదు చేసుకునేటట్లు చూడాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి పొందిన హక్కు ఓటు అని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర వహిస్తుందని, అటువంటి ఓటును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు.మాధవరావు, ఆర్ఐ మద్దులూరి రమణయ్య, వీఆర్వో మౌనిక, కంప్యూటర్ ఆపరేటర్ మదన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ సమ్మేళనం



**మార్టూరు, జనవరి 25, ప్రభాతవార్త**

మార్టూరులోని హీరో హోండా షోరూం పక్కన గల ఎమ్మెల్యే ఖాళీ స్థలంలో మార్టూరు మండల హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూ సమాజాన్ని ఉద్దేశించి దశమహా విద్యల సిద్ధ గురువు, భారతీయ సనాతన ధర్మ వేదిక రాష్ట్ర అధ్యక్షులు పూజ్యశ్రీ నిత్య విద్యానంత భారతి స్వామీజీ, శ్రీ చండీ వేదాశ్రమ వ్యవస్థాపకులు చండీశ్వర శర్వాజి, మహిళ వక్తగా శ్రీ సరస్వతి విద్యా పీఠం విజయవాడ సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ టి.రాధాబాయి, ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్ పలువురు విచ్చేసి హిందూ ధర్మం పరిరక్షణ హిందువుల ఐక్యత చైతన్యం తదితర విషయాలు హిందూ సభా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా చేబ్రోలు రామాంజనేయులు, ఆరవపల్లి హరిగోపాల్,కార్యదర్శులుగా కే.వినయ్,ఎం.శివ,ఏ.జితేంద్ర,ఎన్.రవి,ఎం.సుబ్రహ్మణ్యం, జి.శంకరరావు, ప్రభు రాజరోహిత్, దినేష్, రాజపురోహిత్, సభాధ్యక్షులుగా నాగ శంకర్‌శర్మ, సమరసతా సేవ ఫౌండేషన్ పర్చూరు ఖండ ధర్మ ప్రచారక్ తులసి రాజేష్ పాల్గొన్నారు.

# కాట్రగుంట వీఆర్వో చెన్నకేశవులు మృతి

**- నివాళులర్పించిన తహసీల్దార్ సురేష్**



**కొనకనమిట్ల, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని కాట్రగుండ గ్రామరెవెన్యూ అధికారి ఉల్చా చెన్నకేశవులు(43) ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.ఆయన పార్థివ దేహాన్ని స్వగ్రామమైన గొట్లగట్టు గ్రామానికి తీసుకువచ్చి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు.తొలుత తహసీల్దార్ ఆవుల సురేష్ చెన్నకేశువులు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు రెవెన్యూ శాఖ నుంచి అందించారు. వీరితో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు కే.జానయ్య, మంద రమేష్, ఎంఎన్‌వి దిలీప్ కుమార్, ఆర్ఐ బత్తుల శ్రీనివాసులు, సీనియర్ సహాయకులు మహాదేవరెడ్డి, గ్రామ పెద్దలు ఉన్నారు.

# న్యాయం కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం-పాటికలపూడి

**- బొట్లగూడూరు సంఘనలో దోషులును కఠినంగా శిక్షించాలి**

**- ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి**



**కందుకూరు జనవరి 25, ప్రభాతవార్త**

రజకసామాజికవర్గంపై దాడులును సహించేదిలేదని కందుకూరు డివిజన్ రజకహక్కుల పోరాట కమిటి మాజీ అధ్యక్షుడు పొటికలపూడి శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల కనిగిరి నియోజకవర్గంలోని బొట్లగూడూరులో రజకయువకుడిని స్దంబానికి కట్టేసి హింసించిన సంఘటనపై ఆయన మండిపడ్డారు.తీవ్రంగా ఖండించారు.జరిగిన సంఘటనపై బాధితులకు న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు.ఆదివారం ఆయన కందుకూరులో పాత్రికేయులతో మాట్లాడారు.ఎమ్మెల్యే సైతం సంఘటనను ఖండించకపోవడాన్ని పొటికలపూడి తప్పుపట్టారు.కనిగిరి నియోజకవర్గంలో సుమారు 20వేలకి పైగా ఓటు బ్యాంకు గలిగిన రజకసామాజికవర్గాన్ని పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.మెజారిటీ రజకులు క్షేత్రస్దాయిలో టీడీపీకి అండగా ఉన్నట్లు తెలిపారు.వీరంతా ఓటుబ్యాంకుగా పనిచేస్తున్నారని విశ్లేషించారు. ఇటువంటి పరిస్దితులలో టీడీపీ పాలనలోనే రజకులుపై దాడులు జరగడం, హింసించడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు.రజకులుపై దాడులను ఖండించలేని ఎమ్మెల్యేల వ్యవహారశైలిని ఆయన ఆక్షేపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు జోక్యం చేసుకోవాలన్నారు.రజకుల రక్షణకు ప్రత్యేక చట్టాలు చేయాలని ఆయన విజ్ఞప్తిచేస్తున్నారు. చీమలదిన్నె మహర్షి అనే యువకుడు పొట్టకూటి కోసం ఆటో నడుపుతున్న సమయంలో జరిగిన చిన్న పొరపాటుకు పలువురు సంఘవిద్రోహులు చట్టాన్ని చేతిలోకి తీసుకొన్నారన్నారు. బొట్లగూడూరు నడిబొడ్డున సుమారు 40మంది బట్టలు ఊడదీసి,,,స్తంభానికి కట్టివేసిన కులదురహంకారులు,, సమాజ కంఠకులును కఠినంగా శిక్షించాలని పొటిలకపూడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కులం పేరుతో దూషిస్తూ అమానుషంగా కాళ్లతో, కర్రలతో, చెప్పులతో,మందు సీసాలతో కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.నిందితులును కఠినంగా శిక్షించాలన్నారు.లేనిచో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో మంచి భవిష్యత్

**- ఐక్యంగా పనిచేయండి-2029లో వైసీపీదే అధికారం**




**కందుకూరు జనవరి 25, ప్రభాతవార్త**

వైసీపీలో కష్టపడి పనిచేసినవారికి రానున్న రోజుల్లో మంచి గుర్తింపు, భవిష్యత్ చేకూరనుందని కందుకూరు వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు.ఇందుకోసం అధినేత జగనన్న కంప్యూటర్ బేస్డ్ విదానాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. సంబందిత నాయకులు పనితీరును కంప్యూటర్‌లో నిర్లిప్తం చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం ఆయన స్దానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పనిచేసిన కార్యకర్తల,నాయకుల పనితీరు ఆధారంగానే పార్టీలోనూ,ప్రభుత్వంలోనూ అవసరమైన కీలకపదవులకు ఎంపికచేస్తారని ఆయన అన్నారు.సిఫారసులు మొహమాటాలుతో ఇక పనిలేదన్నారు.కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్దాయివరకు కష్టపడ్డవారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.కావున ప్రతి ఒక్కరూ ఐక్యంగా చిత్తశుద్ధి,అంకితబావంతో పార్టీ అభివృద్ధికి పనిచేయాలనిఆయన సూచించారు.గ్రామాల్లో తెదేపాపాలనపై ప్రజలు ఇప్పటికే విరక్తిచెందారన్నారు.వారి అసమ్మతిని సొమ్ముచేసుకోవాలని సూచించారు.2029లో జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.వైసీపీ అధికారంలోకి రాగానే మనవారికి మంచి ఫలితాలు ఉంటాయని కార్యకర్తలకు భరోసాఇచ్చారు.క్షేత్రస్దాయిలో ప్రజలకు నమ్మకంకలిగించే రీతిలోనాయకులు వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి తోకల కొండయ్య,సీనియర్ నేత గణేశం గంగిరెడ్డి,రైతు అధ్యక్షుడు నలమోతు చంద్రమౌళి, సీనియర్ నాయకులు ఎన్ విజయకుమార్, రాజేష్,లాయర్ ముప్పవరపు కిషోర్,మండలపార్టీ అధ్యక్షుడు ఈదర రమేష్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు వైనాగభూషణం,రావులకొల్లు బ్రహ్మానందరం తదితరులు పాల్గొన్నారు.

# సూర్యప్రభ పై విహరించిన వరాహ లక్ష్మీనరసింహుడు

**- వైభవంగా రథసప్తమి వేడుకలు**





**సింగరాయకొండ,జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలో దక్షిణసింహాచలంగా పేరుగాంచిన పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం శ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం రాజ్యలక్ష్మి,గోదాదేవి సమేత శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి మూలవిరాట్లకు ప్రత్యేక పుష్పాలంకరణతో విశేష పూజలు చేశారు. అనంతరం సూర్య ప్రభ వాహనంపై ప్రత్యేక అలంకరణతో బద్రీ నారాయణుడు అవతారంలో గ్రామ పురవీధులలో విహరించారు.ఈ సందర్భంగా భక్తులు ఫలహారం సమర్పించి స్వామివారిని భక్తిశ్రద్ధ లతో దర్శించుకున్నారు. సూర్యప్రభ వాహనంపై లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాలు, ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సన్నిబోయిన శ్రీనివాసులు, ఈవో కృష్ణవేణి, అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు, ఉదయగిరి సుదర్శనాచార్యులు,పాత సింగరాయకొండ గ్రామ మోతకాపులు,ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆదిమూలపు సురేష్

**సింగరాయకొండ,జనవరి 25,ప్రభాతవార్త**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ సభ్యులు ఆదిమూలపు సురేష్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని సురేష్ తెలిపారు.

# కారు బోల్తా.. నలుగురికి తీవ్ర గాయాలు





**కురిచేడు, జనవరి 25, ప్రభాతవార్త**

వేగంగా వెళ్తున్న కారుకి అకస్మాత్తుగా అడవి పంది అడ్డురావడంతో వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ దుర్ఘటన ఆదివారం మండలంలోని బోధనంపాడు వద్ద చోటుచేసుకుంది. తెలిసిన వివరాల మేరకు హైదరాబాద్ నుండి ఓ కుటుంబం వెలిగండ్ల మండలం రాళ్లపల్లి గుంటెయ్య స్వామి గుడికి మొక్కు తీర్చుకునేందుకు పలువురు వ్యక్తులు రెండు కార్లలో వెళ్తున్నారు. ఈ క్రమంలో బోధనంపాడు కొండ వద్దకు చేరుకునే సరికి అకస్మాత్తుగా అడవి పంది కారుకు అడ్డంగా వచ్చింది. దీంతో పల్టీ కొట్టి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడింది. ఈ ప్రమాదంలో టి.గురవమ్మ,ఎం.పద్మ, ఈ.లక్ష్మమ్మ, డి.వెంకటరమణమ్మ, చిన్నబాబు,గోపిలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స చేసి దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువులు మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తరలించారు. కాగా వీరందరిది పల్నాడు జిల్లా నకరికల్లు మండలం నరసింగపాడు గ్రామమని తెలిపారు. ఉపాధి రీత్య హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా నాగూర్‌మీర గంధ మహోత్సవం



**కురిచేడు, జనవరి 25, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కురిచేడులో గల నాగూర్‌మీర దర్గ గంధ మహోత్సవం శని, ఆదివారాలలో ఘనంగా జరిగింది. శనివారం రాత్రి దర్గాను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నాగూర్‌మీర ఊరేగింపు జెండా ఊరేగింపు తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కులమతాల కు అతీతంగా ఎక్కువ మంది భక్తులు దర్గాను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

# హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**- మాజీ ఎమ్మెల్యే కదిరి**



**సీఎస్‌పురం, జనవరి 25, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయిందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మండిపడ్డారు. ఆదివారం శీలంవారిపల్లెలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు దావోస్ పర్యటన పబ్లిసిటీలో పీక్ పెట్టుబడులను ఆహ్వానించడంలో వీక్ అని కదిరి బాబురావు ఎద్దేవ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న నేటికి కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, పక్క గృహాలు, మంజూరు చేయడంలో విఫలమయ్యారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పి పేదలకు విద్యా వైద్యాన్ని దూరం చేయడం దారుణమన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పెరుగు సుబ్బరామయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బుజ్జి, చెన్నపునాయునిపల్లి సర్పంచ్ యనమల సుబ్బయ్య, నూనె పోలయ్య, వై.గోపాల కృష్ణ, పీసీపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, రెడ్డి, నరాల కొండారెడ్డి, వి.నాగిరెడ్డి, ముప్పూరి శ్రీనివాసులు, మడతల ఓబుల్‌రెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, మూలె మాల్యాద్రి, మునగల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, బలభద్ర జాన్‌బాబు, మేక భాస్కర్, కే.రమణయ్య, మూరంకాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం - సవాళ్ళు సెమినార్‌కు తరలి వెళ్లిన జేవీవీ నాయకులు



**కొనకనమిట్ల, జనవరి 25, ప్రభాతవార్త**

విజయవాడలో ఆదివారం భారత రాజ్యాంగం సవాళ్లపై నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్‌కు పొదిలి డివిజన్ నుంచి జేవీవీ ప్రతినిధులు తరలివెళ్లారు. రాఘవయయ పార్కు సమీపంలోని చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో జరిగిన సెమినార్‌కు ముఖ్య వక్తలుగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్‌రెడ్డి, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, మాజీ ఎమ్మెల్సీలు హాజరయ్యారు. సెమినార్‌కు వెళ్లిన వారిలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి గురుస్వామి, జిల్లా కార్యదర్శి బి.దేవప్రసాద్, ప్రతినిధులు, ఐజాక్‌బాబు, ఆంజనేయ చౌదరి, పీవీ కొండయ్య, యలమందరెడ్డి, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులకు యువనేతలు ఆశీర్వాదం

**బల్లికురవ, జనవరి 25, ప్రభాతవార్త**



నూతన వధూవరులకు చీరాల వైకాపా ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు, గెలాక్సీ గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిద్దా సుధీర్‌కుమార్‌లు తమ ఆశీర్వచనాలు అందజేశారు. ఆదివారం ఒంగోలులోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో జరిగిన షేక్ అబ్దుల్ ఇక్బాల్, మున్నిసా బేగం కుమారుడు అబ్దుల్ రెహ్మాన్, రుమాన్ జాస్మిన్‌ల వివాహ వేడుకకు వీరు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి, స్థానిక నేతలు ఉన్నారు.

## అంతరిక్ష విజ్ఞానం పాఠ్యాంశంగా చేర్చాలి

**వేటపాలెం, జనవరి 25, ప్రభాతవార్త**



అంతరిక్ష విజ్ఞానం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశంగా చేర్చాలని విశ్రాంతి డీఆర్‌డీఓ అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ అందె మురళి వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం వేటపాలెం రోటరీ క్లబ్ లో ప్రొబస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతరిక్షం– ఉప గ్రహాలు అనే అంశంపై ఆయన ప్రసంగించారు. వేగంగా అభివృద్ది చెందుతున్న అంతరిక్ష పరిశోధనలపై నేటి యువత అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించేందుకు ప్రాథమిక స్థాయి నుండి పాఠ్య పుస్తకాల్లో అంశాన్ని జోడించాలని కోరారు. క్రమశిక్షణ, అకుంఠిత దీక్షా దక్షత కలిగిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంతో కలిసి పని చేయటం తన పూర్వజన్మ సుకృతమని వివరించారు. కలాం ఆశీస్సులతో మిరాజ్ 2000 విమాన పరీక్షలు విజయవంతం చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు గొల్లపూడి సీతారాం, ప్రొబస్ క్లబ్ అధ్యక్షుడు జి.సుబ్బారావు, సుబ్బరామయ్య, కోటేశ్వరరావు, బట్ట మోహన్‌రావు, కోసనం నాగమాంబ తదితరులు పాల్గొన్నారు.

### మై ఇండియా మై ఓటు అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు

**వేటపాలెం, జనవరి 25, ప్రభాతవార్త**



స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఆదివారం 16వ జాతీయ ఓటర్స్‌డే సందర్భంగా మై ఇండియా మై ఓటు అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్ధులకు చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్‌నాయుడు బహుమతులు అందజేశారని మండల విద్యాశాఖాధికారి పురుషోత్తం తెలిపారు. చీరాల ఆర్డీవో సూచనల మేరకు శనివారం వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత, ఓటింగ్‌కు సంబంధించి విద్యార్ధులకు అవగాహన కల్పించడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించామని వారు తెలియజేశారు. 8, 9 తరగతులు చదువుతున్న మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులు ఈ పోటీల్లో పాల్గొనగా, వేటపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన షేక్ మొహసీన, బండ్ల సిరివల్లి, ప్రథమ, తృతీయ స్థానాలు, బీసీ వెల్ఫేర్‌హైస్కూల్ విద్యార్ధి జే.భాను రామ చరణ్ ద్వితీయ స్థానం సాధించారు. వీరికి ఆదివారం ఆర్డీవో టి.చంద్రశేఖర్ నాయుడు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో పౌరులే కీలకమని, కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు విద్యార్ధులకు, ప్రజలకు ఓటు విలువ, ఎన్నికల ప్రాముఖ్యత గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. బహుమతులు అందుకున్న విద్యార్ధులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, నహీదా బేగం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.గీతా రాణి, పాఠశాల ఉపాధ్యాయులు తదితర అధికారులు విద్యార్ధులు పాల్గొన్నారు.

### అన్నదానానికి విరాళం అందజేత

**చీరాల, జనవరి 25, ప్రభాతవార్త**



చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ నందు రేపు రథసప్తమి సందర్భంగా పాత చీరాల శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ వారు అన్నదానం చేయుటకు విరాళం అడిగిన పిదప, రెండున్నర బస్తాల బియ్యం, రూ.2వేల నగదు సభ్యుల సహకారంతో అందజేశారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, గుద్దంటి రమేష్, మోహన్‌రావు, తుకారామ్, రామారావు, హనుమంతరావు, సురేష్, ప్రసాదరావు, తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## పీర్ల మాన్యంలో ఐద్వా జెండా ఆవిష్కరణ

**సంతనూతలపాడు, జనవరి 25, ప్రభాతవార్త**



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)14వ జాతీయ మహాసభలు ఈనెల 25నుండి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరుగుతున్న సందర్భంగా ఈ మహాసభలు జయప్రదంకావాలని ఆకాంక్షిస్తూ సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యంలో ఆదివారం నాడు ఐద్వా మహిళా సంఘం జెండాను ఐద్వా నాయకురాలు షేక్ మస్తాన్‌బి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళలపై కొనసాగుతున్న వివక్ష, దాడులు, చట్టబద్దంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం, సమాన పనికి సమాన వేతనం, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశంపై మహాసభల్లో చర్చిస్తారని తెలిపారు. బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో, దేశంలో, స్త్రీలపై సాంస్కృతిక దాడి జరుగుతున్నట్లు వెల్లడించారు. మహిళల వస్త్రధారణ కేంద్రంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తున్నాయని, వీటికి బానిసై యువత చెడిపోతున్నట్లు ఆరోపించారు. వీటిని వెంటనే ప్రభుత్వం నియంత్రించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకురాలు షేక్ నాగూర్ బి, స్థానిక నాయకులు షేక్ ఫరీదాబి, షేక్ మస్తాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరు, మా యువత సేవా ట్రస్టు ఆధ్వర్యంలో

### బాధిత టీడీపీ కుటుంబానికి చేయూత

**సంతనూతలపాడు, జనవరి25, ప్రభాతవార్త**



అంబేద్కర్ నగర్ నాలుగవ లైన్‌లో తుళ్ళి బల్లి మధు అనే టీడీపీ కార్యకర్త క్యాన్సర్ వ్యాధితోమృతి చెందారు. ఈ సందర్భంగా మా ఊరు మా యువత సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఫౌండర్స్ రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు ఆరికట్ల సుమతి, మండల తెలుగుయువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావులు రూ.10వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. అదే విధంగా స్థానిక అంబేద్కర్ నగర్లో టీడీపీ సీనియర్ నాయకులు అల్లడి వెంకట నర్సు అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో ట్రస్టు ఫౌండర్స్ ఈ సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని, ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, యూనిట్ ఇన్‌చార్జి మార్పుడి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా ర్యాలీ, ప్రతిజ్ఞ, మానవహారం

**సంతనూతలపాడు, జనవరి 25, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల ఆర్జెయుకేటీ కళాశాల ప్రాంగణం సమీపంలో ఆదివారం నాడు జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగార్యాలీ,ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఓటు విలువైందని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని తహసీల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.మాబు సుభాని, మండల సర్వేయర్ ఎం.రాజేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్ తేజ్, మండల ఎన్నికల విభాగం కంప్యూటర్ ప్రతినిధి కే.అనిల్, ఆర్‌జీయుకేటీ కళాశాల పిజికల్ డైరక్టర్ పి.భాస్కర్, కళాశాల ప్రతినిధి అభిలాస్, టీడీపీ నాయకులు నాదెండ్ల ఆంజనేయులు, వీఆర్వోలు, గ్రామాల సర్వేయర్లు, కళాశాల విద్యార్ధులు పాల్గొన్నారు.

### రామ్మూర్తిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన తూమాటి, బుర్రా

**లింగసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త**



లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల గ్రామ పంచాయతీ వైసీపీ నాయకులు మాజీ డీలర్ పల్లాల రామ్మూర్తి ఇటీవల జరిగిన రోడ్డు ఆక్సిడెంట్‌లో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, మొగిలిచర్ల గ్రామ వారి నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అగిగి తెలుసుకున్నారు. పార్టీ ఈ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. తోకల కొండయ్య, ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, గణేశం గంగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి కల్యాణ మహోత్సవం

**- పిల్లలమర్రి వారి ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం**

**- హాజరైన ఆదర్శ మల్టీ మీడియా సభ్యులు**

**సంతమాగులూరు, జనవరి 25, ప్రభాతవార్త**



మండలంలోని చవిటి పాలెం గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా శ్రీ భద్రావతి సమేత భావనఋషి స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భావనఋషి పద్మశాలి వంశమూల పురుషుడు. ఆయన సాక్షాత్తూ శ్రీమన్నారాయణుని అంశగా భక్తుల విశ్వాసం.ఈయన భృగు వంశమున జన్మించిన భార్గవశ్రేష్టుడు. ఆయనకు వేద శిర్పుడు వేదములకు శిరస్సు వంటి వాడు,బహుత్తమ,వస్త్రబ్రహ్మ,అనేక బిరుదులు ఉన్నాయి. సకల లోకాలకు వస్త్ర దానం చేసి మానవుల మానప్రాణాలను కాపాడిన ఋషి శ్రేష్టుడు. ఈయన శ్రీ మార్కండేయుని పుత్రుడు. ఆయన శ్రీ భావనారాయణ స్వామిగా పిలువబడుతున్నాడు. ఆయన వైశాక శుద్ధ పంచ మృగశిర నక్షత్రంలో జన్మించారు.చేనేత కార్మికుల ఆరాధ్య దైవం మార్కండేయ భగవానుడు.చేనేత వృత్తికి, సృష్టికి మూలమైన ధారాలను సృష్టించిన ఆది పురుషుడిగా మార్కండేయుడిని చేనేత కుటుంబాలు ( పద్మశాలీలు ) అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. మార్కండేయుడిని చేనేత కళకు,వస్త్రోత్పత్తికి అధిపతిగా భావించి,ప్రతి సంవత్సరం పూజలు నిర్వహిస్తారు. మండలంలోని చవిటి పాలెం గ్రామంలో పద్మశాలియ సంఘం పిల్లలమర్రి కుటుంబాల వారి ఆధ్వర్యంలో భద్రావతి సమేత భావనాఋషి ఆలయంలో స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు,అర్చనలు చేశారు. అనంతరం కల్యాణ మహోత్సవం లో సుమారుగా 30 జంటలు స్వామి వారి కళ్యాణంలో పిటల మీద కూర్చొని స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారుగా 2వేల మందికి పైగా ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ మల్టీ మీడియా అధ్యక్షులు అంగల కుదిటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పిల్లలమర్రి అశోక్ కుమార్, సభ్యులు వినోద్,సురేష్,అజయ్ పలువురు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలలో కొమ్మాలపాడు విద్యార్థికి ప్రథమ బహుమతి

**అద్దంకి , జనవరి 25, ప్రభాతవార్త**





రాష్ట్ర స్థాయి 6వ వ్రాత పరీక్ష పోటీలలో కొమ్మాలపాడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 7వ తరగతి విద్యార్థిని షేక్ నఫియా ప్రతిభ చాటింది. గుంటూరు ఏసీ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చేతిరాత పరీక్షలో ఆమె ప్రథమ బహుమతిని సాధించింది.ఈ సందర్భంగా ఆమెకు నగదు రూ.2,000తో పాటు సర్టిఫికెట్‌ను కుప్పం ద్రవిడియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థిని షేక్ నఫియాకు లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షకుడు చాగంటి రాజేష్ శిక్షణ అందించారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మసనం శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ ఖాసిం, మండల విద్యాశాఖ అధికారులు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్‌లు విద్యార్థిని ప్రతిభను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలకే కాకుండా సంతమాగులూరు మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

### గుడిపాటి ఖాదర్ కుమార్తె నిశ్చితార్దానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి హాజరు

**కనిగిరి, జనవరి 25, ప్రభాతవార్త**





కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని షాదీఖానాలో 13వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుడిపాటి ఖాదర్ కుమార్తె నిశ్చితార్ధ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యానికి ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వధూవరుల వైవాహిక జీవితం సుఖశాంతులతో నిండాలని, భవిష్యత్తులో అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, ఇస్లామియా అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ అహమ్మద్, తమిళనాడు వెంకటరెడ్డి, పాతూరు నాగ, పిచ్చల శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ బుల్లా బాలబాబు, ఆర్ఎంపీ వైద్యులు కాశిం తదితర నాయకులు, బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

### కనిగిరిలో ట్యాలెంట్ టెస్టు ఏర్పాట్లను పరిశీలించిన శ్యామల కాశిరెడ్డి

**కనిగిరి, జనవరి 25, ప్రభాతవార్త**



శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1వ తేదీన న్విహించనున్న 10వ తరగతి విద్యార్ధుల ట్యాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం పరిశీలించారు. కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఈ పరీక్ష నేపథ్యంలో ఎంఈఓలు, ఉపాధ్యాయులతో చర్చించారు. 600 మంది విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయడానికి అవసరమైన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. తరగతి గదుల సిద్ధత, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, పరిశుభ్రత, భోజన వసతి వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే ట్యాలెంట్ టెస్టు ముఖ్య ఉద్దేశమని శ్యామల కాశిరెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని 54 ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదివే విద్యార్థులు విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

### కనిగిరి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆవుల భాస్కర్‌రెడ్డి

**కనిగిరి, జనవరి 25, ప్రభాతవార్త**



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరి ప్రజలకు రాష్ట్ర సేవాదళ్ వాలంటరీ విభాగ జనరల్ సెక్రటరీ ఆవుల భాస్కర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం దేశ ప్రజల్లో దేశభక్తి, ఐకమత్య భావాలను పెంపొందించే పర్వదినమని తెలిపారు. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. కనిగిరి ప్రజలు సుఖ శాంతులతో, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుతూ అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### కనిగిరి ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన చాగని పోతులూరి

**కనిగిరి, జనవరి 25, ప్రభాతవార్త**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరి ప్రజలకు శ్రీ లక్ష్మీ రెడ్డి మా డ్రెస్సెస్ యజమాని చాగని పోతులూరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించే మహోన్నత పునాది అని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తిఐక్యత భావాలను పెంపొందించే గొప్ప పర్వదినమని తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని యువత సత్పథంలో నడుస్తూ దేశానికి కీర్తి తేవాలని ఆకాంక్షించారు. కనిగిరి ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుతూ ప్రజలందరికి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓటు హక్కు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం

**- డిప్యూటీ తహసీల్దార్ పుల్లారెడ్డి**

**పుల్లలచెరువు, జనవరి 25, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ పుల్లారెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 ను పురస్కరించుకుని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది , స్థానిక యువతతో నిర్భయంగా, కుల మత వర్గాలకు అతీతంగా ఎటువంటి ప్రబోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని అందూ కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 సంవత్సరానికి గాను ఓటు కంటే మిన్న ఏది లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను చైతన్యం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి యుతీ, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాసు, కేజీబీవీ విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుంభ శిరీషకు అవార్డ్

**కొరిసపాడు, జనవరి 25, ప్రభాతవార్త**



ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా మండలంలోని అనుబ్రోలు వారి పాలెం గ్రామ పోలింగ్ కేంద్రం 296 కు చెందిన కుంభ శిరీష కు అవార్డు లభించింది. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా విజయవాడలో జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఈ అవార్డును ఆమెకు అందించారు. అవార్డు అందుకున్న కుంభా శిరీషను కొరిసపాడు తాసిల్దార్ జిబి సుబ్బారెడ్డి , డిటీ మెహతాజ్ లతోపాటు రెవెన్యూ కార్యాలయసిబ్బంది ఆమెను అభినందించారు.

## బధిరుల పాఠశాలకు నిత్యావసరాలు పంపిణీ

**అద్దంకి, జనవరి 25, ప్రభాతవార్త**



శ్రీ చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో గాడేపల్లి దివాకర్ దత్తు సౌజన్యంతో 7వేల రూపాయల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, అళహరి హరి ప్రసాద, తమ్మన శ్రీనివాసరావు, సభ్యులు చప్పిడి వీరయ్య, మహాలక్ష్మి రెడ్డి, లేవీ ప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర్ దత్తు, పువ్వాడ రామకోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ పూనూరి ఆరోగ్యం, కాకర్ల వెంకటేశ్వర్లు, కరెస్పాండెంట్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులుగా జువ్వి

**అద్దంకి, జనవరి 25,ప్రభాతవార్త**



అఖిలభారత యాదవ్ మహాసభ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా జువ్విరామును నియమిస్తూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ నియామక ఉత్తర్వులను జువ్విరాముకు అందజేశారు. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో యాదవ సమస్యలపై స్పందిస్తూ మహాసభ పతిష్ఠత పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జువ్వి రాము ప్రకటించారు.

### ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సహాయ కార్యదర్శిగా చిన్ని

**అద్దంకి , జనవరి 25, ప్రభాతవార్త**




ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సహాయ కార్యదర్శిగా అద్దంకికి చెందిన చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావును నియమిస్తూ నియామక ఉత్తర్వులను ఒంగోలు ప్రకాశం భవనంలో ఆయనకు సంఘ బాధ్యులు అందజేశారు.

## ప్రతిభా మూర్తులు మధుర స్మృతులు

**అద్దంకి , జనవరి 25, ప్రభాతవార్త**



ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, క్రాంతి టైర్స్ అధినేత పాటిబండ్ల రంగారావు ఆర్థిక సౌజన్యంతో ప్రతిభా మూర్తులు మధుర స్మృతులు 51వ సభ బంగ్లా రోడ్డు లోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ గార్ల సేవాసదన్‌లో నందమూరి తారక రామారావు స్మారక కళా వేదికలో జరిగినది. ఆదివారం జరిగిన ఈ సభకు నంది పురస్కార గ్రహీత పిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. తొలుత ఆర్‌టిసి డిఎం బెల్లం రామ్మోహనరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రతిభా మూర్తులకు నివాళి అర్పించారు. ఈ సభలో భారత పార్లమెంట్ లో తొలి ప్రతి పక్ష నాయకుడు, పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవిత విశేషాలను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కొండారెడ్డి వివరించారు. సుందరయ్య మహోన్నత మైన నాయకుడని ఆయన చూపిన మార్గంలో ఇప్పటి తరం నాయకులు నడవాలని పేర్కొన్నారు. సినీ హాస్య నటుడు ఎంఎస్ నారాయణ జీవిత విశేషాలను లక్కరాజు శ్రీనివాసరావు వివరించారు. ఈ సందర్భంగా అద్దంకి కళాసాగర్ వ్యవస్థాపక కార్యదర్శి పంతంగి వెంకట సీతారామాంజనేయులుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిహెచ్ కోటయ్య, అన్నంనేని వెంకటరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమోళి, చెన్నుపాటి రామాంజనేయులు,చప్పిడి వీరయ్య, ఆడుసుమల్లి అనంత కోటేశ్వరరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, దివాకర దత్తు, లేవి ప్రసాద్, నిమ్మరాజు నాగేశ్వరావు, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, ఆర్‌వి రాఘవరావు, ఆర్టిస్ట్ బాలు, రఘు చందు, నర్రా గోపాలరావు, అనిల్ కుమార సూరి, కొల్లా భువనేశ్వరి, శ్రావణ్ కుమార్, షేక్ రఫీ, మలాది శ్రీనివాసరావు,గుంజి నాగేశ్వరావు, ఆర్‌టిసి విశ్రాంత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ పంపిణీ

**- వాసవీ క్లబ్ బాధ్యులకు దిశా నిర్దేశం**

**- పలు సూచనలు చేసిన - ఉమా అన్నపూర్ణ**

**అద్దంకి , జనవరి 25,ప్రభాతవార్త**



వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రత్యేక సమావేశం శ్రీచక్ర సహిత వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు దేవస్థానంలో క్లబ్ ఇంటర్ నేషనల్ జాయింట్ సెక్రటరీ ఊటుకూరి ఉమా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి మార్టూరు, యద్దనపూడి, అద్దంకి వాసవీ క్లబ్, వనితీ క్లబ్ అద్దంకి, దత్తాత్రేయ రావినూతల, కరువాది వాసవీ క్లబ్‌లకు చెందిన ప్రెసిడెంట్, సెక్రటరీలు పాల్గొన్నారు. ఆయా క్లబ్‌ల ఆధ్వర్యంలో చేపట్ట వలసిన కార్యక్రమాలను ఉమా అన్నపూర్ణ వివరించారు. ఈ సందర్భంగా పేద మహిళ అయిన మున్నూరు రాజ్యలక్ష్మికి వారి కుటుంబ జీవనాధరం కోసం ఉచితంగా కుట్టుమిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తమ్మన శ్రీనివాసరావు, ఇంటర్ జాయింట్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ గో సేవర్ అయిత శివ నాగరాజు, డిస్టిక్ ఆఫీసర్ పుదత్తు ఆదినారాయణ, జోన్ చైర్మన్ నాదెండ్ల వెంకటరమణ, కొల్లిపర లావణ్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చామర్తి గుణశేఖర్, సెక్రెటరీ కుందా బాలాజీ, ట్రెజరర్ కొత్త మాస్ శివ నాగరాజు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కొత్త మాసు నాగలక్ష్మి, సెక్రెటరీ సునీత, ట్రెజరర్ వంకాయలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అట్లా చిన వెంకటరెడ్డికి పితృవియోగం

**-రాజకీయ-సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన అట్లా**

**- రామిరెడ్డి కన్నుమూత -సంతమాగులూరులో విషాదం**

**సంతమాగులూరు , జనవరి 25,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన సంతమాగులూరు గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అట్ల చిన్న వెంకటరెడ్డి కి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి అట్లా రామిరెడ్డి (80) ఆదివారం మధ్యాహ్నం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. స్వర్గస్తులైన అట్లా రామిరెడ్డికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా, అట్ల చిన్న వెంకటరెడ్డి చిన్న కుమారుడు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబానికి చెందిన రామిరెడ్డి మృతి సంతమాగులూరు మండలంతో పాటు అద్దంకి నియోజకవర్గ రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.రామిరెడ్డి రాజకీయాల్లోనే కాకుండా సాంస్కృతిక రంగంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారు. రంగస్థల కళాకారుడిగా భీముడు, దుర్యోధనుడు వంటి పాత్రలను ఏకపాత్రాభినయంగా పోషిస్తూ నటకళాభిమానుల అభిమానం చూరగొన్నారు. ఆయన నటనకు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రశంసలు లభించాయి.రామిరెడ్డి తల్లి స్వర్గీయ అట్లా సుబ్బమ్మ, సోదరుడు అట్లా అమర లింగారెడ్డి సంతమాగులూరు గ్రామ పంచాయతీ సర్పంచులు గా సుదీర్ఘకాలం సేవలందించారు. మరో సోదరుడు అట్లా సత్యనారాయణరెడ్డి, ఆయన మరదలు అట్లా వెంకటమ్మ మండల పరిషత్ అధ్యక్షులుగా మండల ప్రజలకు విశేష సేవలు అందించారు.ఈ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ అట్ల చిన్న వెంకటరెడ్డి కూడా సంతమాగులూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించి ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు.రామిరెడ్డి మృతి విషయం తెలిసిన వెంటనే వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కళాభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని రామిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. మండలం లోని నాయకులు సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చేవూరి వాసు రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నిబోయిన గురు యాదవ్,మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, దుద్యాల చినగాలయ్య, బాపట్ల పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ సన్నిబోయిన ఏడుకొండలు, చిన వెంకటరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

